మాట్లాడుతున్న ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

కల్తీ విత్తనాలు అమ్మితే

సహించేది లేదు

ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు రూరల్, మే16 : కల్తీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేస్తే సహించేది లేదని కలెక్టర్ ఇలా త్రిపాఠి డీలర్లను హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్‌లో విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల డీలర్లకు విత్తన చట్టంపై అవగాహన కల్పించారు. జిల్లాలోని ప్రజలు ఎక్కువగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారన్నారు. వ్యవసాయ, పోలీస్ శాఖ, విత్తన డీలర్లు మన్వయంతో పనిచేస్తూ నకిలీ విత్తనాలు సరఫరా కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులను స్పందించాలని, సంబంధిత అధికారులు సైతం రైతుల సందేహాలను నివృత్తి చేసి సలహాలు, సూచనలు అందించాలన్నారు. గ్రామస్థాయిలో నాణ్యమైన విత్తనాల కొనుగోలుపై రైతు వేదికల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఎరువులు, విత్తన షాపులపై ఆకస్మిక తనిఖీలు చేస్తూ నిబంధనలు ఉల్లంగిచిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాల పరిమితి పూర్తయిన పురుగు మందుల అమ్మకాలు చేసినా, పీసీలు లైసెన్స్‌లో పొందుపర్చకుండా స్టాక్ అమ్మినా, రైతులకు రసీదులు ఇవ్వకపోయినా, దుకాణాదారులు రికార్డులు, లేబుల్స్ సక్రమంగా నిర్వహించకున్నా, నకిలీ వాటిని విక్రయించినా క్రిమి సంహారక చట్టం 1968 ప్రకారం రూ.10వేల నుంచి రూ.50వేల వరకు జరిమానా, ఒక నెల నుంచి ఏడు సంవత్సరాల జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. విత్తనాల విషయంలో ఎలాంటి అవినీతికి పాల్పడినా విత్తనాల చట్టం 1986, సీడ్స్ రూల్స్ 1968, సీడ్ కంట్రోల్ ఆర్డర్ 1983, ఈసీ చట్టం 1955 ప్రకారం కేసులు నమోదు చేసి నెల నుంచి ఏడు ఏండ్ల జైలు శిక్ష తప్పదన్నారు. అనంతరం కలెక్టర్ డీలర్లతో నకిలీ విత్తన, ఎరువులు, పురుగు మందులు విక్రయాలు జరపమంటూ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్‌చంద్ర, ఏడీలు శ్రీపాల్, శ్రీధర్, వ్యవసాయ విస్తరణ అధికారులు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు 17 పోలింగ్ కేంద్రాలు

ములుగురూరల్, మే 16 : వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా జిల్లాలో 10,299 మంది పట్ట భద్రులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు 17పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రచారం నిర్వహించుకునే అభ్యర్థులు ములుగు ఆర్డీవో ద్వారా అనుమతులు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగులకు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఉంటుందన్నారు. నిబంధనలకు సంబంధించి ఏదైనా ఫిర్యాదు చేయాల్సి వస్తే 1950 ద్వారా తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

మున్నూరు కాపులు

అన్ని రంగాల్లో రాణించాలి

వెంకటాపురం (నూగూరు), మే 16 : మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాపులు ఉన్నత విద్య అభ్యసించాలని, రాజకీయాల్లోనూ ముందంజలో ఉండి సమాజ సేవ చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జి దనపనేని వెంకటేశ్వర్లు, వెంకటాపురం మండల అధ్యక్షుడు జక్కుల శ్యామ్, జనరల్ సెక్రటరీ దాసరి నారాయణరావు, మండల నాయకులు సుంకరి రంగయ్యనాయుడు, చేరు రాంబాబు, దనపనేని నాగరాజు, శనగల నర్సింహారావు, బెజ్జని సత్తిబాబు, పడాల రమేశ్, బెజ్జని పూర్ణ, శివకుమార్, సతీశ్, మహేశ్ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న దేవయ్య పటేల్

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- 15 రోజుల్లో వడ్ల కాంటాలు పూర్తి చేయాలి
- భూపాలపల్లి కలెక్టర్ భవేశ్‌మిశ్రా

భూపాలపల్లి రూరల్, మే 16 : యాసంగి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, తూనికలు కొలతలు, పౌర సరఫరాల శాఖల అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 117 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు 16,500 మెట్రిక్‌టన్నుల వడ్లు కొనుగోలు చేసినట్లు చెప్పారు. అకాల వర్షాలతో ధాన్యం తడువకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. రెండు రోజుల్లో ఓపీఎంఎస్‌లో డాటా ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు. రాబోయే 15 రోజులు కీలకమని, వ్యవసాయ శాఖ అధికారుల అంచనా ప్రకారం ఇంకా సుమారు 45 వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రావొచ్చని, అప్రమత్తంగా ఉండి కొనుగోలు చేయాలని సూచించారు. ధాన్యం తడవకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్, డీఆర్డీవో నరేశ్, పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, సివిల్ సప్లై డీఎం రాఘవేందర్, తూనికలు కొలతల శాఖ అధికారి శ్రీలత, మార్కెటింగ్ శాఖ అధికారి కనక శేఖర్, కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలు, రైస్ మిల్లర్ల సంఘం సభ్యులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

యూనిఫాంలను పరిశీలిస్తున్న భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

స్కూలు దుస్తులు సిద్ధం చేయాలి

కాటారం : విద్యా సంస్థల పునఃప్రారంభంలోగా యూనిఫాంలు సిద్ధం చేయాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులకు సూచించారు. కాటారం మండలకేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో జీవన జ్యోతి మండల సమాఖ్య మహిళా సంఘం సభ్యులు విద్యార్థుల యూనిఫాంల కుట్టు ప్రక్రియను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంలు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. మండలంలోని మొత్తం 49 మండల పాఠశాలలకు 901 మంది బాలురు, 988 మంది బాలికలతో కలిపి 1889 మంది విద్యార్థులకు 3,878 యూనిఫాంల తయారీకి జీవన జ్యోతి మండల సమాఖ్య సభ్యులకు ఇచ్చినట్లు చెప్పారు. యూనిఫాంలను జూన్ 10లోగా అందించాలని 12 నుంచి పాఠశాలలు ప్రారంభమవుతాయన్నారు. జూన్ 10లోపు బాల, బాలికలకు యూనిఫాంలను అందించనున్నట్లు చెప్పారు. సీజన్ పూర్తవగానే మహిళా సభ్యులకు చేయాత కల్పిస్తామన్నారు. యూనిఫాంల తయారీ విధానాన్ని బట్టి నాణ్యతను పరిశీలించి అభినందించారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మండలంలోని పోతుల్‌వాయి, బయ్యారం గ్రామాల్లో ప్రైమరీ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో నరేశ్, తసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు, ఎంపీవో ఉపేంద్రయ్య, పీఆర్ డీఈ సాయిలు, కుట్టు శిక్షకురాలు వనిత పాల్గొన్నారు.

ములుగు రూరల్ : ములుగులో జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

కృష్ణకాలనీ : సమావేశంలో మాట్లాడుతున్న జోనల్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య

డెంగీపై అవగాహన కలిగి ఉండాలి

- వ్యాధి నివారణ దినోత్సవంలో వక్తలు
- ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో ర్యాలీలు

ములుగు రూరల్/కృష్ణకాలనీ/మహదేవపూర్/కాళేశ్వరం/కాటారం, మే 16 : డెంగీ వ్యాధి లక్షణాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని వక్తలు సూచించారు. సమాజంతో భాగస్వామ్యమై వ్యాధి నివారణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గురువారం జాతీయ డెంగీ వ్యాధి నివారణ దినోత్సవాన్ని ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆస్పత్రులు, పీహెచ్‌సీల పరిధిలో ర్యాలీలు నిర్వహించడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో ములుగులోని ప్రభుత్వ దవాఖాన నుంచి చేపట్టిన ర్యాలీని డీఎంహెచ్‌వో అప్పయ్య ప్రారంభించారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుడా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీకాంత్, రవీందర్, పవన్‌కుమార్, సిబ్బంది తిరుపతయ్య, దుర్గారావు, సంపత్ రావు, భాస్కర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు. భూపాలపల్లి మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన వేడుకల్లో జోనల్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య, డీఎంహెచ్‌వో మధుసూదన్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉమాదేవి, భూపాలపల్లి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ రోహిణి, సీహెచ్‌వో ఓనపాకల రాజయ్య, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ కోఆర్డినేటర్ లక్ష్మణ్, సిబ్బంది రమేశ్, అలీం, శ్రీదేవి, శ్యామ్‌ప్రసాద్, గోపి, సతీశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మహదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి, కాళేశ్వరం పీహెచ్‌సీల ఆధ్వర్యంలో గురువారం పలు గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమాల్లో మెడికల్ ఆఫీసర్ సుస్మిత, రమ్య, హెల్త్ సూపర్ వైజర్ మాషూక్ అలీ, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, అడప రాజరమణయ్య, నీరజ, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కాటారం పీహెచ్‌సీలో నిర్వహించిన కార్యక్రమంలో వైద్యులు ఎం మౌనిక, తిరుపతిరెడ్డి, సూపర్‌వైజర్ పద్మావతి, హెల్త్ అసిస్టెంట్‌లు రాజు, సమ్మయ్య, టెక్నీషియన్స్ పుష్పలత, సాగర్, సిబ్బంది పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

పీఆర్సీ ప్రకటించాలని వినతి

ములుగు రూరల్, మే 16 : మెరుగైన పీఆర్సీని ప్రకటించాలని కోరుతూ గురువారం హైదరాబాద్‌లో పీఆర్సీ 2వ కమిషన్ చైర్మన్ శివ శంకర్‌కు పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యడ సురేందర్, మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి, పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ముదరేసి చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షంగౌడ్, గౌరవ అధ్యక్షుడు పుణ్‌రెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రం హెచ్‌ఆర్ఏ స్లాబ్ రేటును 25 శాతానికి, మారుమూల ప్రాంతంలో హెచ్‌ఆర్ఏ 18 శాతానికి పెంచాలని, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు మధ్య వేతన వ్యత్యాసాన్ని తగ్గించాలన్నారు. పీఆర్సీ ఫిట్‌మెంట్ 40శాతం ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు వివరించారు.

సోలార్ ప్లాంట్‌కు

స్థల సేకరణ చేయాలి

భూపాలపల్లి రూరల్, మే 16: సోలార్ ప్లాంట్ నిర్మాణానికి స్థల సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా తహసీల్దార్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో సోలార్ ప్లాంట్ నిర్మాణానికి స్థల సేకరణ, మహదేవపూర్-సిరొంచ జాతీయ రహదారి నిర్మాణానికి సీఏ ల్యాండ్, మీ సేవ కేంద్రాల దరఖాస్తులు, ధరణి సమస్యల పరిష్కారంపై తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని మండలాల్లో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన భూమిని పరిశీలించాలన్నారు. మీ సేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, మహదేవపూర్-సిరొంచ జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన అటవీ భూమికి బదులుగా ప్రభుత్వ భూమి అప్పగించాల్సి ఉన్నందున తహసీల్దార్లు, అటవీ, ఆర్‌అండ్‌బీ అధికారులు సంయుక్త సర్వే చేయాలని కలెక్టర్ సూచించారు.

బీఫార్మసీకు దరఖాస్తు చేసుకోవాలి

ములుగురూరల్, మే16 : 2024-25 విదా సంవత్సరానికి 1వ తరగతి, 5వ తరగతిలో బెల్ట్ అవైలబుల్ స్కూల్స్‌కు ఆసక్తి గల విద్యార్థులకు ప్రవేశాలు కల్పించేందుకు తల్లిదండ్రులు దరఖాస్తులను సమర్పించాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 1వ తరగతిలో 20 సీట్లు, 5వ తరగతిలో 22 సీట్లు ఉన్నాయని, ఈ నెల 19 నుంచి వచ్చే నెల 7 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో మంగపేట ఆదర్శ హైస్కూల్, ములుగు సాధన, అరవింద స్కూల్స్ ఉన్నాయని తెలిపారు. 31.08.2017 నుండి 31.08.2018 మధ్య జన్మించిన వారు 1వ తరగతికి అర్హులని, 31.08.2013 నుండి 31.08.2014 మధ్య జన్మించిన వారు 5వ తరగతికి అర్హులని అన్నారు. ఒక కుటుంబంలో ఒక విద్యార్థికే అర్హత ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంత తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతానికి చెందిన వారి ఆదాయం రూ.2లక్షలకు మించొద్దన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న శ్రీధర్

మృతుడి కుటుంబానికి సాయం

తాడ్వాయి, మే 16 : మండలంలోని ఊరట్టం జీపీ పరిధి కొత్తూరు గ్రామానికి చెందిన గజ్జెల సంతోష్ మృతిచెందగా ఆయన కుటుంబానికి గురువారం బీఆర్ఎస్ నాయకులు ఆర్థిక సాయం అందజేశారు. నిరుపేద కుటుంబం కావడంతో దశదినకర్మకు హాజరైన ఊరట్టం మాజీ సర్పంచ్ గొంది శ్రీధర్‌తో పాటు నాయకులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మృతుడి భార్య వాణికి రూ.10వేలు, 25కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కోరం సమ్మక్క, మహేశ్, మధు, వెంకటేశ్వర్లు, సోమయ్య, రాంబాబు, రాములు, సాగర్, నవీన్, మహేందర్ పాల్గొన్నారు.

వ్యసనాలకు దూరంగా ఉండాలి

మాట్లాడుతున్న ఎస్సై పవన్‌కుమార్

మహదేవపూర్, మే 16: యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై పవన్‌కుమార్ సూచించారు. గురువారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువత బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులకు వ్యక్తిగత, బ్యాంక్ వివరాలు ఇవ్వొద్దన్నారు. గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గుడుంబా, గంజాయి విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. సమావేశంలో పోలీసులు చంద్రమోహన్, కిషన్, తిరుపతి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో

దున్నపోతులు మృతి

కృష్ణకాలనీ, మే 16 : విద్యుదాఘాతంతో రెండు దున్నపోతులు మృతి చెందిన ఘటన భూపాలపల్లి మండలంలోని పంబాపూర్‌లో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు గ్రామానికి చెందిన రైతులు శాదం వెంకన్న, చింతకాయల కిరణ్ సీడ్ (విత్తనం) కోసం రెండు గొడి దున్నపోతులను పెంచుకుంటున్నారు. మేత కోసం పశువుల మందలోకి బుధవారం వెళ్లిన దున్నపోతులు సాయంత్రం వరకు రాకపోవడంతో రాత్రంతా వెతికారు. గురువారం ఉదయం గ్రామానికి చెందిన ఎల్లముల ఐలమ్మ పొలం వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ తీగలు తగిలి మృతి చెంది ఉన్నాయి. దున్నపోతుల విలువ రూ. 2,10,000 ఉంటుందని బాధితులు వెంకన్న, కిరణ్ తెలిపారు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని వారు కోరారు.

చల్లగరిగెలో పాడి గేదె..

చిట్యాల : విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందిన ఘటన మండలంలోని చల్లగరిగె గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం.. గ్రామానికి చెందిన సిరిపెల్లి నరేశ్‌కు చెందిన పాడి గేదె గ్రామ శివారులో మేతకు వెళ్లింది. ప్రమాదవశాత్తు అక్కడే ఉన్న 11 కేవీ విద్యుత్ వైరుకు తగిలి మృతి చెందింది. దీని విలువ రూ. 50 వేలు ఉంటుందని, తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నాడు.

మల్హర్ : తాడిచర్లలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఘనంగా పుట్ట మధు జన్మదిన వేడుకలు

మహదేవపూర్/మల్హర్/కాటారం, మే 16 : బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు జన్మదిన వేడుకలను గురువారం మహదేవపూర్, మల్హర్ మండలం తాడిచర్ల, కాటారంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్ రావు, మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, మండల మహిళా అధ్యక్షురాలు ఓడేటి స్వప్న, మాజీ మహిళా అధ్యక్షురాలు అన్నమనేని అరుణ, నాయకులు పెండ్యాల మనోహర్, మోహన్‌రెడ్డి, అన్కారి ప్రకాశ్, తడకల రమేశ్, పల్లినేని శ్రీనివాస్‌రావు, కలికోట దేవేందర్, వంశీ, మాజీ వార్డు సభ్యుడు కడార్ల శంకర్, యూత్ పట్టణ అధ్యక్షుడు కూరతోట రాకేశ్, మండల ఉపాధ్యక్షుడు చందు, తాడిచర్లలో పీఏసీఎస్ చైర్మన్ చెప్యాల రామారావు, మండల యూత్ అధ్యక్షుడు జాగిరి హరీశ్, కో ఆప్షన్ సభ్యుడు అయూబ్‌ఖాన్, నాయకులు రాజేశ్వరావు, యాదగిరిరావు, తాజుద్దీన్, అక్కపాక సమ్మయ్య, రామిడి గట్టయ్య, నిఖిల్, రాజు, కిషన్, సాంబయ్య, కాటారంలో జోడు శ్రీనివాస్, పంతకాని సడవలి, ఊర వెంకటేశ్వరరావు, తిరుపతి, శంకర్, వెంకటస్వామి, శ్రీలక్ష్మీ చౌదరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

జూన్ 30 వరకు ఇంటర్ ప్రవేశాలు

భూపాలపల్లి రూరల్, మే 16 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో జూన్ 30 వరకు ప్రవేశాలు పొందవచ్చని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి కే దేవరాజం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్కారు కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ఉపకార వేతనాలు అందజేస్తామని, అనువజ్ఞులైన అధ్యాపకుతో విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు నేరుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు వెళ్లి మొదటి విడతలోనే ప్రవేశాలు పొందవచ్చని ఆయన సూచించారు.

ఐటీఐల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్

భూపాలపల్లి రూరల్/ఏటూరునాగారం, మే 16 : ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ కళాశాలల్లో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైనట్లు భూపాలపల్లి, ఏటూరునాగారం ప్రభుత్వ ఐటీఐల ప్రిన్సిపాల్స్ జగన్మోహన్‌రెడ్డి, వెంకటేశ్వరరావు గురువారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు www.http://iti.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా జూన్ 16 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థికి సీట్ అలాట్‌మెంట్, కాలేజీ వివరాలతో కూడిన మెస్సేజ్ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఐటీఐల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో అప్లై చేస్తే సరిపోతుందని వారు తెలిపారు.

మోడల్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

వెంకటాపూర్, మే 16 : మండలంలోని జవహర్‌నగర్ ఆదర్శ కళాశాలలో ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి టెన్త్ పూర్తయిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూప్‌ల్లో 40 చొప్పున మొత్తం 160 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. టెన్త్‌లో వచ్చిన జీపీఏ ఆధారంగా ప్రవేశం ఉంటుందన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా అప్లై చేసుకోవాలని సూచించారు. వివరాకు 90002 83113 నంబర్‌లో సంప్రదించాలన్నారు.దూరప్రాంత విద్యార్థినులకు హాస్టల్ సదుపాయం ఉన్నట్లు చెప్పారు.

భద్రాద్రి కొత్తగూడెం అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు

చికిత్స ఖర్చు ప్రభుత్వం భరించాలి

ములుగురూరల్, మే 16 : లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తూ అప స్మారక స్థితికి వెళ్లిన బూర్గుపేట ఉపాధ్యాయుడు పోరిక మధుకుమార్ వైద్య ఖర్చును ప్రభుత్వమే భరించేలా చూడాలని కోరుతూ గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్ డీ వేణుగోపాల్‌కు కుటుంబ సభ్యులు, ములుగు జిల్లా ఉపాధ్యాయల సంఘం నాయకులు, వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ అడిషినల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి కలెక్టర్‌తో మాట్లాడి రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ విషయాన్ని తెలియజేసి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారన్నారు. కార్యక్రమంలో మధుకుమార్ కుటుంబ సభ్యులు సర్వణ్‌కుమార్, రఘురాం, సారయ్య, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గొప్ప సమ్మారావు, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్, టీఆర్‌టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీరా రాజానాయక్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పాల్తియా సారయ్య, జిల్లా బంజార నాయకులు హట్కర్ సమ్మయ్య, భూక్యా సోమనాయక్, పోరిక జయరాం, సునీల్‌కుమార్, అనంతరామ్, రాజు, కుమార్‌పాడ్య పాల్గొన్నారు.

క్వారీ పనులను అడ్డుకుంటున్న గ్రామస్తులు

క్వారీ పనులను అడ్డుకున్న గ్రామస్తులు

పలిమల, మే 16 : మండలంలోని పంకెన క్వారీ పనులను గ్రామస్తులు గురువారం అడ్డుకున్నారు. పంకెన రెండు క్వారీల్లో మనుషులతో ఇసుక తవ్వకాలు జరపాల్సి ఉండగా నిర్వాహకులు మాత్రం భారీ యంత్రాలతో పనులు చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. గ్రామస్తులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో గ్రామీణ ప్రాంతాల్లో క్వారీలను ఏర్పాటు చేశారని వారు తెలిపారు. ఉపాధి విషయమై క్వారీ నిర్వాహకులను వేడుకున్నా పట్టించుకోవడం లేదని, సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వృద్ధ దంపతులపైకి దూసుకొచ్చిన టిప్పర్

కృష్ణకాలనీ, మే 16 : ద్విచక్ర వాహనంపైకి టిప్పర్ లారీ దూసుకు రావడంతో వృద్ధ దంపతులకు పెను ప్రమాదం తప్పింది. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో గురువారం సాయంత్రం ఈ ఘటన చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. కారల్ మార్క్స్ కాలనీకి చెందిన శిరుప సమ్మయ్య-విజయలక్ష్మి దంపతులు సుభాశ్‌కాలనీ వైపు వెళ్తుండగా అంబేద్కర్ సెంటర్‌లో రోడ్డు క్రాస్ చేస్తున్న క్రమంలో కాటారం వైపు వచ్చిన టిప్పర్ లారీ వారిని ఢీకొట్టింది. విజయలక్ష్మికి తీవ్ర, సమ్మయ్యకు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే అక్కడికి చేరుకున్న ఎస్సై సంధ్యారాణి, కానిస్టేబుల్ తాబ్సు వారిని తమ వాహనంలో జిల్లా ప్రధాన దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

హనుమాన్ భక్తులకు మహా అన్నదానం

కృష్ణకాలనీ, మే 16 : జిల్లాకేంద్రంలోని రామాలయంలో గురువారం భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ గంద్ర హరీశ్‌రెడ్డి శోభ దంపతులు హనుమాన్ మాలధారులకు గురువారం మహాన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ దంపతులు సీతారాములు, ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూ